తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
08 మార్చి 2026
పేజీలు : 8

# పంచాయతీరాజ్ ఏఈ ఈ సచిన్ పై ఎమ్మెల్యే ఆగ్రహం!!

- నాణ్యత ప్రమాణాలలో రాజీ పడేది లేదు - మరోసారి ఇలా జరుగుతే సహించేది లేదు
- నేను మీ మంచినీళ్ల బాటలు కూడా ఇంతవరకు తాగలేదు - రోడ్లను చూస్తే బాధ వేస్తోంది
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్,మార్చి 07(జనంసాక్షి) :**
ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే చర్యలు తప్పవని పంచాయతీరాజ్ ఏఈ ఈ సచిన్ పై పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని అల్లిపూర్ గ్రామంలో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పలు అభివృద్ధి పనులకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా 26 లక్షలతో నూతనంగా నిర్మాణం చేసిన హెల్త్ కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించడంతోపాటు 30 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు,చేశారు.అనంతరం సర్పంచ్ కోదాటి సాయికిరణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, ఇప్పటివరకు అల్లిపూర్ గ్రామంలో కోటి,40 లక్షలతో అభివృద్ధి పనులు చేశామని, మరో 20 లక్షల ఈజీఎస్ నిధులతో అభివృద్ధి పనులు చేయనున్నట్లు తెలిపారు.గతంలో అధికారంలో ఉన్న బి ఆర్ఎస్ ప్రభుత్వం ఏ అభివృద్ధి చేయకున్నా ఐదుసార్లు ఓట్లు వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయి రెండు సంవత్సరాల కాలంలోనే ఎంతో అభివృద్ధి చేసి చూపించామని,తాను గడపగడపకు పర్యటించినప్పుడు ఉన్నటువంటి సమస్యలు అన్ని పరిష్కారం చేశామన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని విడతలవారీగా నెరవేర్చుతున్నామని, 20 రోజులలో మంచినీటి బావి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు కేటాయించి ప్రజలకు త్రాగునీరు అందజేస్తానని స్పష్టం చేశారు. ప్రజలు అభివృద్ధిలో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని,ప్రజా సమస్యలు ప్రశ్నించినప్పుడే పరిష్కార మార్గం దొరుకుతుందన్నారు.అల్లిపూర్ గ్రామంలో వేసినటువంటి సిసి రోడ్ల దుస్థితి చూస్తే బాధగా ఉందని, నాకు ఎంతటి దగ్గర వారైనా నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడితే అధికారులపై చర్యలు తప్పవని పరోక్షంగా అధికారులను హెచ్చరించారు.గత ప్రభుత్వం లాగా తాను కమిషన్లకు కక్కుర్తి పడే నాయకుడిని కాదని, మరోసారి నాణ్యత ప్రమాణాలు పాటించని అధికారుల విషయంలో సహించేది లేదన్నారు. ప్రభుత్వం నాణ్యత విషయంలో చిత్తశుద్ధితో ఉందని, రెండు సంవత్సరాల కాలంలో ఎక్కడ అవినీతి జరిగిన హెచ్చరిస్తూనే వస్తున్నానని ఉద్వేగంతో మాట్లాడారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల కాలంలో దేశవ్యాప్తంగా సన్న బియ్యం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రజా ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు, ఫ్రీ బస్సు, ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే విజయ రమణారావు స్పష్టం చేశారు. రానున్న ఆరు నెలల కాలంలో పింఛన్లు పెంచి ఆదుకుంటామని కొత్త పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. గతంలో అల్లిపూర్ గ్రామంలో ప్రజలు అడగకుండా సిసి రోడ్లు వేశామని, ఇవన్నీ ప్రజలు గుర్తించాలని కోరారు. రానున్న కాలంలో జరిగే అభివృద్ధి పనులలో ఎలాంటి నాణ్యత లోపం జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, సీసీ రోడ్లు నాణ్యతతో నిర్మాణం చేయాలని, వేసిన సిసి రోడ్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి తప్ప, అనతి కాలంలోనే రోడ్లు ధ్వంసం కావద్దని సూచించారు.తాను మొదటి నుండి నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచిస్తున్న,ఎందుకు పట్టించుకోవడం లేదు అర్థం కావడం లేదని అన్నారు.నేను ఏనాడు పర్సెంటేజ్ ల కోసం ఫోన్లు చేసిన దాఖలాలు లేవని హెచ్చరించారు. గత ప్రభుత్వం లాగా నేను కానని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మచ్చలేని ప్రభుత్వం అని గుర్తుండిపోయే విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ఉండాలని పరోక్షంగా అధికారులను హెచ్చరించారు. ఇంకా రానున్న మూడు సంవత్సరాల కాలంలో అల్లిపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే విజయ రమణారావు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు ను సర్పంచ్ కోదాటి సాయి కిరణ్ ఉపసర్పంచ్ దాడి తిరుపతి పాలకవర్గ సభ్యులు ఘనంగా గజమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివ్యదర్శనరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, అల్లిపూర్ సర్పంచ్ కోదాటి సాయి కిరణ్, తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ రావు,ఉట్లవరప్రసాద్, గోపు నారాయణరెడ్డి,మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,డాక్టర్ ఉదయ్ కుమార్,తో పాటు అల్లిపూర్ గ్రామ ప్రజలు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మహిళల్లో సంకల్పశక్తి ఎక్కువగా ఉంటుంది

- ✧ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా పోలీసులకు ఘన సన్మానం..
- ✧ గోదావరిఖని ఏసీపీ కార్యాలయంలో మహిళా సిబ్బందితో వేడుకలు..
- ✧ మహిళల సేవలు అభినందనీయం ఏసీపీ ఎం.రమేష్..



**గోదావరిఖని, జనంసాక్షి :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరిఖని ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ ఎం. రమేష్ పోలీస్ అధికారులతో కలిసి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది తో కలిసి కేక్‌కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందిని శాలువా లతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏసీపీ ఎం.రమేష్ మాట్లాడుతూ, మహిళల్లో సంకల్పశక్తి ఎక్కువగా ఉంటుందని, వారు ఏ రంగంలో నైనా గొప్ప విజయాలు సాధించగలరని అన్నారు.దేశంలోని అన్ని రంగాల్లో మహిళలు ఉన్నత స్థానాలకు చేరుకుంటూ పురుషులతో సమానంగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో హక్కులు ఉన్నాయని తెలిపారు. మహిళా అధికారులు తమ పూర్తి శక్తి,సామర్థ్యాలతో విధులు నిర్వహిస్తూ తమ లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. పురుషుల కంటే మహిళల్లో నిబద్ధత ఎక్కువగా ఉంటుందని, పలు విభాగాల్లో మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా సేవలంది స్తున్నారని తెలిపారు.పోలీస్ స్టేషన్లలో రిసెప్షన్ విధులు, కోర్టు డ్యూటీ ఆఫీసర్, రైటర్, పెట్రోలింగ్, బ్లూ కోట్స్, సైబర్ వారియర్స్, పాఠశాలలు మరియు కళాశాలల్లో షీ టీమ్స్ ద్వారా సైబర్ క్రైమ్‌లపై అవగాహన కార్యక్రమాలు, ముఖ్యమైన బందోబస్త్ బాధ్యతలను మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది సమర్థంగా నిర్వహిస్తున్నారని అన్నారు. గృహహింస, వైవాహిక వివాదాల వంటి కేసుల్లో బాధిత మహిళలకు కౌన్సెలింగ్ అందిస్తూ మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని అభినందించారు.మహిళలు పలు రంగాల్లో సాధిస్తున్న విజయాలు రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్న ఏసీపీ,మహిళా అధికారులు ధైర్యంగా ఉండి తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు.మహిళా పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, రామగిరి ఎస్ఐ దివ్య, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ అనూష, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ ప్రగతి పథం.. ఇందిరమ్మ గృహ ప్రవేశం!

## ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి



**బోధన్, మార్చి 8 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను శనివారం బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ మేరకు పట్టణంలోని 11 వార్డులో సిపిఐఎం నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యులు ఏషాల గంగాధర్ ఇంటిని సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మావతి శరత్ రెడ్డి, బోధన్ ఎసిపి శ్రీనివాస్, బోధన్ తహసీల్దార్ విఠల్, బోధన్ పట్టణ సిఐ వెంకట నారాయణ, మాజీ కౌన్సిలర్ బొగ్గుల ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏషాల సురేందర్, సాయిబాబ గౌడ్, రాజా గౌడ్, ఏషాల శ్రావణ్, యేషాల శంకర్, ఏషాల సుమంత్, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, మున్సిపల్ ఏఈ సూర్య శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ శంకర్, పౌలు, తోట సత్యనారాయణ అడ్వకేట్ బొగ్గుల రవీందర్ మేస్త్రి శ్రీనివాస్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. బోధన్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో సుమారుగా బోధన్ నియోజకవర్గంలో 3000 పైన ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. రాబోయే కాలంలో ఏప్రిల్ నెలలో రెండవ దఫా ఇందిరమ్మ ఇండ్లు మరో 3000 పైన కొత్తవారికి మంజూరు చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నది అందులో ప్రధానంగా కొత్త రేషన్ కార్డులు ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల వరకు ఫ్రీ కరెంటు అలాగే మహిళలకు బస్సు ఫ్రీ వీటితోపాటు వృద్ధులకు వికలాంగులకు వితంతులకు పెన్షన్ లో అందిస్తున్నాము రాబోయే కాలంలో మరింత మందికి మరిన్ని కొత్త సంక్షేమ పథకాలు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి మండలి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడానికి పూనుకుంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిజమైన అర్హుల కోసం సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వం ముందుంటుందని స్పష్టం చేశారు.

## ఎన్ఎస్ఎస్ వింటర్ స్పెషల్ క్యాంప్ ప్రారంభం మర్కల్ గ్రామంలో సేవా కార్యక్రమాలు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 7 (జనం సాక్షి)**శనివారం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాల, కామారెడ్డిలోని జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వింటర్ స్పెషల్ క్యాంప్ ప్రారంభ కార్యక్రమం ప్రిన్సిపల్ డా. సి. శోభారాణి ఆధ్వర్యంలో అధ్యాపకులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సమక్షంలో విజయవంతంగా నిర్వహించబడింది. అనంతరం ఎన్ఎస్ఎస్ బృందం దత్తత గ్రామమైన మర్కల్ గ్రామానికి వెళ్లి అక్కడి ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచ్ ప్రియాంక, గ్రామ కార్యదర్శి శ్రావంతి ప్రధానోపాధ్యాయులు కిరణ్ మరియు పాఠశాల సిబ్బంది సమక్షంలో మరో ప్రారంభ కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి. చంద్రకళమార్గదర్శకత్వంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను వివిధ గుంపులుగా విభజించి వారికి పనుల షెడ్యూల్ ప్రకారం బాధ్యతలు కేటాయించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాఠశాల మైదానం మరియు పాఠశాల పరిసరాలను శుభ్రపరిచారు. గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యింది.

## మండల అభివృద్ధికి నిధులు మంజూరు

### మంత్రి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు శివకుమార్



**ముత్తారం మార్చి 07(జనంసాక్షి)**ముత్తారం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో సి.సి. రోడ్ల నిర్మాణలతో పాటు ఇతర అభివృద్ధి పనుల కోసం కోటి పది లక్షల రూపాయల (1,10,00,000/-) భారీ నిధులను మంజూరు చేయించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు ముత్తారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు బియ్యాని శివకుమార్ శనివారం కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి సహకారంతో అడవి శ్రీరాంపూర్,కేసనపల్లి, దడియపూర్,హరిపురం, మారుపల్లి,జిల్లాలపల్లి, సీతంపేట, ఇప్పలపల్లి,ముత్తారం పోతారం, మచ్చుపేట,లక్కారం,ఖమ్మంపల్లి గ్రామాలలో నిధులు మంజూరు అయినావని అయన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ.. ముత్తారం మండల అభివృద్ధిపై మంత్రి చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధకు ఈ నిధుల మంజూరే నిదర్శనమని కొనియాడారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేసినందుకుగాను మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శ్రీధర్ బాబు నాయకత్వంలో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాస, అక్షరబ్యాసం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 7 (జనం సాక్షి)**వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి అంగన్వాడి కేంద్రంలో శనివా రం అంగన్వాడీ లెవల్ మానిటరింగ్ కమిటీ సమా వేశం నిర్వహించగా 2వార్డ్ కౌన్సిలర్ ఏనుగు జ్యోతి తీరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలోకి చిన్న పిల్లలను పంపించాలని చిన్నారుల తల్లిదండ్రులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన,అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు ఆమె యూనిఫాంలను పంపిణీ చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ను అంగన్వాడీ టీచర్లు సన్మానించారు.

## మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శ

**ముత్తారం మార్చి 07(జనంసాక్షి)** ముత్తారం గ్రామ మాజీ ఎంపీటీసీ మల్యాల రాజయ్య కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజి శనివారం పరామర్శించారు. ఇటీవల రాజయ్య గుండె పోటుతో మరణించడంతో విషయాన్ని తెలుసుకున్న బాలాజి మృతుడి రాజయ్య ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట తాటిపాముల శంకర్,నూనెటి కృష్ణ,కొల విజయ్, అకోజు అశోక్ చారి, సమ్మయ్య,దేవేందర్, మూగ రవి తోపాటు తదితరులు ఉన్నారు,

## కామారెడ్డి జిల్లాలో ఆపరేషన్ కవచ్ పంజా అంతర్రాష్ట్ర దొంగల ముఠాల గుట్టురట్టు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 7 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లాలో నేరాల నియంత్రణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్ దిశానిర్దేశంలో అమలు చేస్తున్న ఆపరేషన్ కవచ్ క్షేత్ర స్థాయిలో అద్భుత ఫలితాలను ఇస్తోంది. రాత్రిపూట గస్తీని ముమ్మరం చేస్తూ, అనుమానిత వాహనాల తనిఖీలను పకడ్బందీగా నిర్వహించడం వల్ల వరుస దొంగతనాలకు చెక్ పడటమే కాకుండా, అంతర్రాష్ట్ర ముఠాలు సైతం పోలీసులకు చిక్కుతున్నా యి. ఈ క్రమంలోనే రామారెడ్డి, బాన్సువాడ మరియు బిచ్కుంద ప్రాంతాల్లో జరిగిన మూడు వేర్వేరు దొంగతనాల కేసులను పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. రామారెడ్డి మండలం పోసానిపేటలో రైతు బండి పెంటయ్యకు చెందిన రూ. 5 లక్షల విలువైన మహీంద్రా ట్రాక్టర్ను దొంగిలించి బాన్సువాడ వైపు పారిపోతున్న ముఠాను గాంధారి పోలీసులు సమర్థవంతంగా అడ్డుకున్నారు. ట్రాక్టర్ దొంగతనానికి గురైందన్న విషయం యజమానికి కూడా తెలియకముందే, పద్మజీ వాడి ఎక్స్ రోడ్ వద్ద వాహన తనిఖీలు చేస్తున్న గాంధారి ఎస్సై బి. ఆంజనేయులు, కానిస్టేబుల్ వెంకట రాములు, హోంగార్డులు హరి లాల్, అహ్మద్ షరీఫ్, కె. రాములు నిందితులను గుర్తించి పట్టుకున్నారు. వారి నుంచి ట్రాక్టర్తో పాటు రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మరో ఘటనలో, బాన్సువాడ చైతన్య కాలనీలో అనుమానాస్పదంగా తిరుగుతున్న మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అంతర్రాష్ట్ర దొంగను పోలీసులు ప్రాణాలకు తెగించి పట్టుకున్నారు. సినిమా ఫీట్లను తలపిస్తూ గోడలు దూకి తప్పించుకోవాలని చూసిన నిందితుడిని కానిస్టేబుళ్లు డి. నవీన్, జి. సుదర్శన్ రావు, పవన్ వెంబడించి బంధించారు. అదేవిధంగా బిచ్కుందలో ఇంటి గేటు తాళం పగలగొట్టి బైక్ దొంగిలించి పారిపోతున్న మహారాష్ట్ర ముఠాను ఏఆర్ కానిస్టేబుళు నర్సగౌండ, రామ్ చందు, ఉమాకాంత్, సచిన్ అత్యంత సాహసోపేతంగా పట్టుకున్నారు. విధి నిర్వహణలో అసాధారణ సమయస్ఫూర్తిని, ధైర్యాన్ని ప్రదర్శించిన ఈ అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ తన కార్యాలయానికి పిలిపించి ప్రత్యేకంగా అభినందించారు. వారికి నగదు పురస్కారాలను అందజేస్తూ, ఇలాంటి అంకితభావం తోటి సిబ్బందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జిల్లాలో నేరస్తులకు భయం, ప్రజలకు భరోసా కల్పించడమే తమ లక్ష్యమని,ఆపరేషన్ కవచ్ ద్వారా నిరంతరం నిఘా కొనసాగుతుందని ఈ సందర్భంగా ఎస్పి స్పష్టం చేశారు.

## నలందలో ఘనంగా 22వ వార్షికోత్సవ సంబరాలు



**ఆర్మూర్,మార్చి7(జనంసాక్షి):**ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి లో గల నలంద పాఠశాల 22వ వార్షికోత్సవం నిర్వహించారు. ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గొనె లహరి,ఎంఈఓ పింజ రాజ గంగారం, 24 వార్డ్ కౌన్సిలర్ రవి గౌడ్, తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ పోచంపల్లి శ్రీనివాస్, 8వ వార్డ్ కౌన్సిలర్ డిచ్పల్లి శారద,4 వ వార్డ్ కౌన్సిలర్ సృజన్,ఈ అభ్యస్ ఐఐటి ఒలంపియాడ్ అకాడమి తెలంగాణ సీఈఓ మణికంఠ, వీరితోపాటు జబర్దస్త్ ఫేమ్ సద్దాం హుస్సేన్, పటాస్ భాస్కర్, జబర్దస్త్ పులి, పటాస్ ఫ్రేమ్ యాంకర్ శ్రీమతి లిఖిత గారు, మరియు ఆర్మూర్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ రఘు లహరి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించినప్పుడే ప్రగతి సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. నలంద పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. విద్యార్థులు అబ్దుల్ కలాం,సానియా మీర్జా లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నలంద పాఠశాల 22వ వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా నలంద యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల నాట్య ప్రదర్శనలు, సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి .వార్షికోత్సవ సంబరాలలో విద్యార్థులు ,తల్లిదండ్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అందరూ పాల్గొని ఈ వార్షికోత్సవాన్ని విజయవంతం చేశారు.

## ఇండ్లు లేని నిరుపేదలకు-ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల అందజేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 7 (జనం సాక్షి)** 41వ వార్డ్ లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ ఫారాలు పంపిణీ చేసిన 41వ వార్డ్ కౌన్సిలర్ కాళ్ళ రాజమణి గణేష్ లబ్ధిదారులకు అందజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల గృహ స్వప్నాన్ని నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తామని కాళ్ళ రాజమణి గణేష్ తెలిపారు. 41వ వార్డ్ ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు తమకు ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్ ఫారాలు అందజేయడం పట్ల కాళ్ళ రాజమణి గణేష్ గారికి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబంది రాజు పాల్గొనడం జరిగింది.

## జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ను సందర్శించిన కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 7 (జనం సాక్షి)**శనివారం జిల్లా కలేక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల చిన్న మల్లారెడ్డి మండలం కామారెడ్డి నీ సందర్శించడం జరిగింది మొదట మధ్యాహ్న భోజనము తయారు చేసే వంటగదిని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వారు ఎలాంటి ఒత్తిడి లేకుండా భయం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మంచిగా చదవాలని వారు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని ప్రోత్సహించారు. అలాగే పాఠశాలలో గల కంప్యూటర్ లాబ్ ను పరిశీలించి ఎనిమిదో తరగతి విద్యార్థులు కంప్యూటర్లో తయారుచేసిన పోస్టర్ ను పరిశీలించారు. పాఠశాల పరిశుభ్రతను పరిశీలించి ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని సూచించారు. అవసరమైన సౌకర్యాలను త్వరలో కల్పిస్తామని,ఈ సందర్భంగా ఎలాంటి ఒత్తిడి లేదా భయం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జిల్లా ను ఉతీర్ణత లో ప్రథమ స్థానంలో లో ఉంచాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నలిని దేవి,ఎంఈఓ ఎల్లయ్య, గ్రామ సర్పంచ్ కార్యవర్గము, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమాన్లు, ఎంపీడీవో, గ్రామ కార్యదర్శి, గ్రామ పూర్వ విద్యార్థుల సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు మొదలగువారు పాల్గొన్నారు.



# సివిల్స్ విజేత సృజన తండ్రి గుడెల్లి రాజేశంకు ఘన సన్మానం



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 07 (జనంసాక్షి):** సివిల్స్ ఎంపికైన గుడెల్లి సృజన తండ్రి సింగరేణి కార్మికుడైన గుడెల్లి రాజేశంను తోటి ఉద్యోగు లు, యూనియన్ నాయకులు, అధి కారులు కలిసి శనివారం ఓసీ పీ-1 సైట్ కార్యాలయ ఆవరణలో శాలువాతో సన్మాని ంచి అభినందించారు. ఈ సంద్భంగాంగా ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ మాట్లాడు తూ....యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో జాతీయస్థాయిలో 55వ ర్యాంకుతో తెలంగాణలో మొదటి స్థానం సాధించి, సింగరేణి బిడ్డగా కీర్తి గడించిన గుడెల్లి సృజనకు శుభాకాంక్షలు తెలుపుతూ... వారి తండ్రి సింగరేణి ఆర్జీ-3 ఓసీపీ-1లో జనరల్ అసిస్టెంట్‌గా పని చేస్తూ కూతురు ప్రతిభను గుర్తించి కోచింగ్ ఖర్చులకు వెనుకాడకుండా, అమ్మాయనిచూడక, ఐదు సంవత్సరాల నుండి ఢిల్లీలో ప్రత్యేక శిక్షణ ఇప్పించి, తన భార్య రాణి సలహా, సహకారంతో కుమారులు రవితేజ, విష్ణుతేజలతో సమానంగా ప్రోత్సహించారని తెలిపారు. సింగరేణి ఆర్జీ-3 పరిధిలోని సెంటనరికాలనీలోనే పదవ తరగతి వరకు, ఇంటర్ హైదరాబాదులో, సింగరేణి ప్రాంతంలోని జేఎన్టీయూ (మంథని)లో ఇంజనీరింగ్ చేసి ప్రపంచంలో అతి కష్టమైన పరీక్ష అయిన సివిల్స్ సాధించిన సృజనకు హ్యాట్సాప్ చెప్పుతూ, ప్రతీ సింగరేణి ఉద్యోగి కష్టపడి పనిచేస్తూ వచ్చే జీతంతో కుటుంబసభ్యుల సంక్షేమం, పిల్లల ఉన్నత స్థాయికి పాటుపడాలన్నారు. ఈ విషయంలో గుడెల్లి రాజేశంకుటుంబాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, పట్టుదలతో కష్టపడి ఫలితం వచ్చేవరకు ప్రయత్నించిన సృజనను ప్రత్యేకంగా అభినందిస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ రావుల పాపయ్య, రక్షణ అధికారి అజయ్ కుమార్, సంక్షేమ అధికారి సాయి స్వరూప్, యూనియన్ నాయకులు మల్లేష్ యాదవ్, మల్లారెడ్డి, అల్లం తిరుపతి, కట్కూరి శ్రీనివాసరెడ్డి, బంక చంద్రశేఖర్, మాడుగుల ప్రభాకర్ రెడ్డి, ఎండి. ఇస్మాయిల్, కొలిపాక దాసరి ుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రామిక మహిళల ఉపాధి రక్షణ చట్టాల అమలుకై పోరాడుదాం

## పెద్దపల్లి జిల్లా కార్యదర్శి డి బుచ్చమ్మ,



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 07 (జనంసాక్షి):** శ్రామిక మహిళల ఉపాధి రక్షణ చట్టాల అమలుకై పోరాడుదామని ప్రగతి శీల మహిళా సంఘం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి డి. బుచ్చమ్మ అన్నారు. శనివారం ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ ఉత్సవాన్ని ఈనెల ఒకటి నుండి 8 వరకు అన్ని గ్రామాలలో సదస్సులు సమావేశాలు నిర్వహి ంచాలని రాష్ట్ర పిలుపులో భాగంగా 8వ కాలనీ ఐఎఫ్టీయు కార్యాలయంలో పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బుచ్చమ్మ, ఈ. మేరీ, జే. నిర్మల, బండ పద్మ, పట్టణ అధ్యక్షురాలు కుందారపు శారదలతో కలిసి మాట్లాడారు. భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్న మహిళలపై అన్ని విధాలుగా ఇంట బయట పని ప్రదేశాలలో అవమానాలకు వేధింపులకు గురి అవుతున్నారని మతోన్మాద బిజెపి ఆర్ఎస్ఎస్ మనువాద భావజాలాలను మహిళలపై రుద్దతూ వంటింటికి పరిమితం చేస్తున్నారని మహిళలపై దాడులు మానభంగాలు యాసిడ్ దాడులు చిన్నపిల్లలపై వృద్ధులపై అత్యాచా రాలు హత్యలు నిత్యం జరుగుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవటం లేదని మహిళలకు రక్షణ లేకుండా పోయిందని పోరాడి సాధించుకున్న హక్కులను చట్టాలను నేటి ప్రభుత్వాలు అమలకు పూనుకోకుండా తుంగలో తొక్కి వేస్తున్నారని వీటికి వ్యతిరేకంగా శ్రామిక మహిళల ఉపాధి రక్షణ చట్టాల అమలకై సమాజంలో మహిళలందరూ ఐక్యమై పోరాటాలలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం 8వ కాలని పట్టణ నాయకురాలు యు. పద్మ, ఎం. లక్ష్మి, రాజమణి, గుండు పద్మ, దుర్గం లక్ష్మి,, కే. లావణ్య , బి. భవాని, లక్ష్మీ, స్వరూప, మండల మణెమ్మ, భాగ్యలక్ష్మి ,అంజలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం మొత్తం మారుతున్న మహిళా వివక్షలో మార్పు లేదు



- సంఘటిత పోరాటాలతోనే సమాన హక్కులు,వేతనాలు సాధించాలి
- జిల్లా ఉపాధ్యక్షులు మారెళ్ళ శ్రీలత

**కరీంనగర్ టౌన్ మార్చి- 7 ( జనం సాక్షి )** కరీంనగర్ నగరంలో ముకుంద లాల్ మిశ్ర భవన్ అమెజ,నాఈఎ,ఆజఈఎ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ జిల్లా సదస్సు నిర్వహించారు.అమెజ జిల్లా ఉపాధ్యక్షులు మారెళ్ళ శ్రీలత మాట్లాడుతూ దేశ జనాభాలో 48 %గా ఉన్న మహిళల విద్య ,ఆరోగ్యం,ఆర్థిక అభివృద్ధి,భద్రత తదితర అంశాలు పరిశీలిస్తే మహిళా వివక్ష స్పష్టంగా కనిపిస్తుంది. భారత దేశ ఆర్థికఅభివృద్ధి లో మహిళా భాగస్వామ్యం లేకుంటే అసంపూర్ణ కథ చిత్రం గా మారుతుంది. దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో మహిళ వాటా 18% గా ఉన్న మహిళ సాధికారత లోపం, వివక్ష బీజేపీ ప్రభుత్వం చూపిస్తుంది. భారతీయ సంస్కృతి లో గొప్ప స్థానం ఉందని చెప్పిన ఆచరణలో తీవ్రస్థాయిలో దురాచారాలు,అకృత్యాలు, మహిళల మీద బిన్న రూపాల్లో దాడులు జరుగుతున్నాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో ప్రకారం 4.45 లక్షల నేరాలు జరిగాయని నివేదిక తెలిపింది. ఎటువంటి జీతం భత్యాలు లేని మహిళలు పురుషుల కంటే పది రెట్లు ఎక్కువ ఉన్నారు. సమాన పనికి సమాన వేతనం,సమాన హక్కులు,పని ప్రదేశాలలో రక్షణ,సెలవులు,ఉచిత న్యాయ సహాయం,పని భద్రత లేకుండా నాలుగు లేబర్ కోడ్స్ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది.మహిళా ప్రజా ప్రతినిధుల నుండి మొదలుపెడితే కింది అసంఘటిత రంగ కార్మికులకు ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.అందుకని శ్రామిక మహిళ లోకం,ప్రజలు కలిసి సంఘటిత ఉద్యమాలు నిరంతరం కొనసాగుతుందని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో అమెజ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్,జిల్లా సహాయ కార్యదర్శి పున్నం రవి,నాఈఎ గర్ల్స్ కన్వీనర్ ఉప్పునూటి మానస, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ ముక్కెర బుజ్జమ్మ,శాతవాహన యూనివర్సిటీ మహిళా కన్వీనర్ దయమని,ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాల్వ సారిక,జిల్లా ఉపాధ్యక్షులు నాగెల్లి పద్మ, బాయిని ప్రియంక,బూడిద రజిత,సహాయ కార్యదర్శిలు సరిత,స్వరూప, సుమలత తదితరులు పాల్గొన్నారు

# బచ్‌పన్ పాఠశాలలో ఎల్లో కలర్స్ డే వేడుకలు



**యైటీంక్లయిన్ కాలని మార్చి 07 (జనంసాక్షి) :** పారిశ్రామిక ప్రాంతంలోని బచపన్ కిడ్స్ పాఠశాలలో ఎల్లో కలర్స్ వేడుకలు జరుపుకున్నారు. శనివారం పాఠశాల ఆవరణలో జరిగిన ఎల్లో కలర్స్ డ్రేస్సులు ఉపాధ్యాయులు, విద్యార్థుల వేసుకుని వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం సుధారాణి, మాట్లాడుతూ.... పసుపు అనేది సూర్యరశ్మి, ఆశ, ఆన ందం రంగు, ఇది ఆనందం, ఆశావాదం, జ్ఞానోదయం, సృజనాత్మకత, సూర్యరశ్మి, వసంత కాలం, రంగు. రంగును పునరుద్ఘాటించడానికి మరియు బలోపేతం చేయడానికే పసుపు దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ రోజు పాల్గొన్న వారందరికీ చాలా సరదాగా ఉంటుందని, చిన్న పిల్లలు వివిధ రంగులను గుర్తించడానికి, వేరు చేయడానికి, వాటి గురించి మాట్లాడటానికి, రంగు వారి జీవితాలను ఎలా పెంచుతుందని, ప్రభావితం చేస్తుందో ఆలోచించడానికి సహాయపడుతుందన్నారు. పర్యావరణం నుండి పసుపు వస్తువులను ఉపయోగించి తరగతులలో గెక్కోస్ రంగును పరిచయం చేశారని తెలిపారు.. రంగులు జీవితంలో అంతర్భాగమని దానిని మరింత రంగురంగులగా చేయడానికి, మేము ప్రతి నెలా రంగుల దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. పసుపు "జ్ఞానాన్ని" సూచిస్తుందని అందువల్ల పసుపు రంగుల దినోత్సవాన్ని చాలా ఉత్సాహంతో జరుపుకుంటుమన్నారు. పిల్లలు పసుపు రంగులో ఉన్న బొమ్మలను, కూరగాయలు, పండ్లు, పువ్వులను పేర్లను చెప్పారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయ బృందం నసీమాబేగం, కావ్య, శృతి, సంది స్రవంతి, మమత, వాసీమా, శైలజ, లతశ్రీ, హారిక, అనూష, మాధవి, సంధ్య, పిఈటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం'

## తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేత



**గంభీరావుపేట మార్చి 07 (జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తాసిల్దార్ మారుతి రెడ్డి వినతిపత్రం అందజేశారు వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 28 నెలలు గడుస్తున్న రైతులకు ఇస్తామన్న రైతు భరోసా ఇప్పటికీ వరకు మూడు పంటలకు బాకీ పడ్డ రైతు భరోసా, రైతు కూలీలకు ఇస్తామన్న 12 వేల రూపాయలు,వృద్ధులకు ఇస్తామన్న 4000 ,మహిళలకు ఇస్తామన్నా 2500 పెన్షన్ ,500 రూపాయలు గ్యాస్ , అర్హులైన అందరికీ, గృహజ్యోతి 200 యూనిట్ల అందించడంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యం చెందింది. అనిఇప్పటికైనా ఇచిన హామీలు వెంటనే అమలు చేయాలని తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు , మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు, బాజీ హుస్సేన్, మండల ప్రధాన కార్యదర్శి, మల్లేష్ యాదవ్, దేవేందర్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కృష్ణవేణిలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**రుద్రంగి మార్చి 7 (జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శనివారం ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను పాఠశాల యజమాన్యం శాలువాలతో సత్కరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్ మాట్లాడుతూ... మహిళా లేనిదే మనుగడ లేదని ఈ రోజుల్లో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. పాఠశాల డైరెక్టర్లు తీపి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగ నరసయ్య, పడాల సురేష్ మరియు కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్ లు పాఠశాల మహిళా ఉపాధ్యాయులకు ముందస్తు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవవేడుకలు



**కరీంనగర్ టౌన్ మార్చి 7 ( జనం సాక్షి )**ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సెమినార్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రోజాస్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ స్థాపకురాలు మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సాకా శైలజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె తన ప్రసంగంలో తన వ్యాపార ప్రయాణాన్ని వివరించి, మహిళలు తమ లక్ష్యాల సాధనలో ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. మన లక్ష్యాల వైపు నిజాయితీగా మరియు కష్టపడి పనిచేస్తే సమాజం నుండి తప్పకుండా మద్దతు లభిస్తుంది. అయితే విజయానికి నిజాయితీ మరియు నిబద్ధత ఎంతో ముఖ్యమని ఆమె తెలిపారు. అలాగేకళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ మాట్లాడుతూ ఒక మహిళను విద్యావంతురాలిని చేయడం అంటే ఒక దేశాన్ని విద్యావంతం చేయడమే అని అన్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శిరీష, నర్మద, రిపేకా, డా. చంద్రశేఖర్, తారా, శ్రీలత మరియు అరుణ పాల్గొన్నారు. విద్యార్థులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అని తెలిపారు

## విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి

### జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో మార్చి 7 ( జనం సాక్షి** )రాయికల్ మండలం అల్లీపూర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే బాయ్స్ వసతి గృహాన్ని శనివారం ఆకస్మిక తనిఖీ చేసిన జెడ్పి సి ఈ వో గౌతమ్ రెడ్డి.శనివారం రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని మహాత్మా జ్యోతి రావు పూలే బాయ్స్ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వసతి గృహం పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అధికారులకు ఆదేశించారు. తప్పనిసరిగా వసతి గృహం ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించాలని, వసతి గృహం ఆవరణలో పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా విద్యార్థులకు వండుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, వంటలు గ్యాస్ పొయ్యి మీదనే వండాలని, కూరగాయలు తాజాగా ఉండాలని వంట సరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని కు సూచించారు. అదేవిధంగా కిచెన్ గార్డెన్ వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. భోజన వసతుల గురించి విద్యార్థులతో నేరుగా అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉన్నత లక్ష్యాలు సాధించాలంటే క్రమశిక్షణ గల విద్య అవసరమని విద్యార్థులు అనుకున్న ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కిచెన్ గార్డెన్ లో కూరగాయల మొక్కలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు.

## స్కై స్కూల్లో ఘనంగా మహిళా దినోత్సవం

### మహిళా ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 7 (జనంసాక్షి)**వేములవాడలోని సాయి నగర్లో ఉన్న స్కై స్కూల్ లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా పలు క్రీడా పోటీలు నిర్వహించారు.విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో నిత్యం పాఠాలు బోధిస్తూ బిజీగా ఉండే మహిళా ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ఆసరి మహేష్ మాట్లాడుతూ కుటుంబ పోషణలోనే కాకుండా సమాజ అభివృద్ధిలో కూడా మహిళల పాత్ర ఎంతో గొప్పదన్నారు.విద్య, ఉద్యోగం,సేవా రంగాల్లో మహిళలు ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.మహిళల సాధికారతే సమాజ పురోగతికి మూలమన్నారు.అనంతరం పోటీల్లో విజయం సాధించిన మహిళా ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజ్ఞం హై స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**జనం సాక్షి రాయికల్:**స్థానిక విజ్ఞం ఉన్నత పాఠశాలలో శనివారం రోజు ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.విద్యార్థినిలు సమాజంలో మహిళలు, ఆడపిల్లలు ఎదురుకుంటున్న సమస్యలు వివిధ రకాల వేషధారణలతో, నృత్యాలతో కళ్ళకు కట్టినట్టు చూపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయికల్ మున్సిపల్ నూతన రెండవ కార్యవర్గం హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ ,మహిళా సాధికారతే లక్ష్యంగా ఉన్న మన దేశంలో మన రాయికల్ మున్సిపాలిటీ లో 12 కౌన్సిలర్ స్థానాల్లో 7 మంది మహిళలు ఉండడం నిజమైన మహిళా సాధికారత అని, ప్రతి మగవారి విజయం వెనుక మహిళ ఉంటుందనేది నా నిజజీవిత అనుభవమని,మహిళల గౌరవం, సమానత్వం మరియు హక్కులను కాపాడటం మనందరి బాధ్యత అని,మహిళలు కుటుంబానికి, సమాజానికి పునాది.వారి ప్రేమ, త్యాగం, ధైర్యం మరియు కృషి సమాజ అభివృద్ధికి మార్గదర్శకమని అన్నారు.మున్సిపల్ చైర్మన్ కటుకం రవి మాట్లాడుతూ తన చిన్నతనం నుండి ఎన్నో కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని ఇప్పుడు ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని, తన ఒడిదుడుకుల జీవిత ప్రయాణం లో తన భాగస్వామి పాత్ర అనిర్వచనీయమని అన్నారు. వైస్ చైర్పర్సన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి మహిళ వార్డు కౌన్సిలర్ లు తోపారపు ప్రశాంతి, కూనారపు మానస భూమేష్,వేముల మౌనిక రాము,ఎలిగేటి లతిక అనిల్, బత్తిని మహేశ్వరి నాగరాజు మచ్చ గంగ లక్ష్మీలు పాల్గొని వారి జీవితాల్లో మహిళలు గా ఎదురుకున్న సమస్యలు, వాటిని అధిగమించే సూచనలు, విద్యార్థులు వారి జీవితాల్లో నిర్దేశించుకోవాల్సిన లక్ష్యాలను గురించి వివరించారు.ప్రత్యేక అతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య నిపుణురాలు డాక్టర్ శ్వేత చొల్లంకి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత పాఠశాలలోనే మీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాకారం కోసం ప్రయత్నం చేయాలన్నారు. చిన్న బెల్లాల్ సర్పంచ్ బొంతల లక్ష్మి భూమన్న పాల్గొని మహిళల యొక్క గొప్పతనం ఉదయం నుండి రాత్రి వరకు వారు పడే కష్టాలను గురించి వివరించారు.మున్సిపల్ కౌన్సిలర్ లను,మహిళా ఉపాధ్యాయులను, కర్మచారినుల ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు భూక్య రాకేష్ నాయక్, పుర్రె శ్రీధర్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహం గా పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయండి-- పి రామకృష్ణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 7 (జనం సాక్షి)**మార్చ్ 24,25 తేదీల్లో కామరెడ్డి పట్టణంలో జరిగే ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రామకృష్ణ, ఆహ్వాన సంఘం అధ్యక్షులు విజయరామ రాజుల పిలుపు మార్చ్ 24,25 తేదీల్లో కామరెడ్డి పట్టణంలో జరిగే ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని.ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రామకృష్ణ, ఆహ్వాన సంఘం అధ్యక్షులు విజయరామరాజులు పిలుపునిచ్చారు శనివారం నాడు కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన ప్రెస్ మీట్ లో వారు మాట్లాడుతు అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకేఎంఎస్ సంస్థగత బలోపేతం కోసం, బలమైన ఉద్యమాలను చేపట్టడం కోసం కామారెడ్డి రెడ్డి పట్టణంలో ఇట్టి మహా సభ నిర్వహిస్తున్నమన్నారు. మహాసభలకు ముఖ్య వ్యక్తగా ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే సిపిఎంఎల్ మాసులైన రాష్ట్ర నాయకులు గుమ్మ నరసయ్య, సిపిఐ ఎంఎల్ మాసలైన రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, వక్తలుగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నిజామాబాదు రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా కార్యదర్శి ప్రభాకర్, ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం కృష్ణ , ప్రధాన కార్యదర్శి ఈ రామకృష్ణ, ఏఐయుకేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి దేవారం, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి ప్రసంగిస్తారని వారు తెలిపారు. రెండవ రోజు 25 నాడు 300 మందితో ప్రతినిధుల సభ జరగబోతుందని, సభలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు పి విజయరామరాజు ఆహ్వాన సంఘం సందేశం ఇస్తారని, ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు డి పాపారావు ప్రారంభోపన్యాసం చేస్తారని, ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేజీ రామచంద్ర వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు అన్న అంశంపై ప్రసంగిస్తారని వారి పేర్కొన్నారు. ఇట్టి రెండు రోజుల మహాసభ కార్యక్రమాలను ప్రజలు ప్రజాస్వామిక వదలు విద్యావంతులు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.విలేకరుల సమావేశం లో ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి కిషోర్, కోశాధికారి బి కిశోర్, టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎ ప్రకాష్, సహాయకార్యదర్శి ఎ అనిస్, పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి జీ సురేష్, జిల్లా నాయకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఆర్మూర్,మార్చి 7(జనం సాక్షి):**ఆర్మూర్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి 49 వ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు.ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని వార్డుల వారీగా పెర్కిట్, మామిడిపల్లి, ఏరియా హాస్పిటల్ లో వేడుకలను నిర్వహిం చారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఏరియా ఆసుపత్రిలో ప్రసూతి వార్డులో పండ్ల పంపిణీ చేశారు.ఆర్మూర్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోల సుధాకర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ల్లో జీవన్ రెడ్డి తిరిగి ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిగా మరింత అభివృద్ధి చేస్తారన్నారు.జీవన్ రెడ్డి అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే జీవన్ రెడ్డిగా మారిందని వారు కొనియాడారు.గత 10 ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధి ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయిం దన్నారు.కాంగ్రెస్, బిజెపి నాయకుల వ్యవస్థతో విసిగివేజారిన ప్రజలు జీవన్ రెడ్డిని గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో 16వ వార్డు ఇంచార్జి తహసిన్,17వ వార్డు కౌన్సిలర్ నదిమ్.బిఆర్ఎస్ పార్టీ వార్డు ఇన్చార్జులు ప్రవీణ్ గౌడ్, మట్టెల ప్రవీణ్,మట్టెల అంజాద్, మల్యాల నర్సారెడ్డి,డేవిడ్,చిట్టి నవీన్, ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**మంథని, ( జనంసాక్షి ) :** పేద ప్రజల చిరకాల కోరిక సొంత ఇంటి కల ను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్ బాబు నెరవేరుస్తున్నారని మంథని మున్సిపల్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు అన్నారు. శనివారం మంథని మున్సిపల్ నాలుగో వార్డ్ గంగపురి లో దాసరి సంధ్య మల్లికార్జున్ ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని తన చేతుల మీదుగా ఇంటి నిర్మాణానికి ముగ్గు పోశారు. తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాంగ్రెస్ ప్రభుత్వానికి, మంత్రి శ్రీధర్ బాబు కు లబ్ధిదారు దాసరి సంధ్య మల్లికార్జున్ ఈసందర్భంగాకృతజ్ఞతలుతెలియజేశారు.



# మెడికవర్ హాస్పిటల్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




**కరీంనగర్ బ్యూరో, మార్చి 07 (జనంసాక్షి) :** కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో శనివారం రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ఆకుల శైలజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆకుల శైలజను ఆసుపత్రి యాజమాన్యం తరపున ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ఆరోగ్య రంగంలో మహిళల సేవలు అమూల్యమని అన్నారు. కుటుంబ సభ్యులు చేయలేని సేవలను ఆసుపత్రుల్లో మహిళా వైద్యులు, నర్సులు, సిబ్బంది ఎంతో నిబద్ధతతో అందిస్తున్నారని తెలిపారు. సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ రోగుల ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న మహిళలకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్‌హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు అనెస్థీషియా డాక్టర్ వినయ్‌కుమార్, కార్డియాలజిస్టు డాక్టర్ అనీష్ పబ్బ, క్రిటికల్‌కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ సత్యనారాయణ, న్యూరో సర్జన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి, గైనకాలజిస్టు డాక్టర్ శ్రీనయన, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, హెచ్ ఆర్ ఈశ్వర్, చంద్రశేఖర్, మనోజ్, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రయాణ ప్రాంగణం అనే బోర్డు లేక ఇబ్బందులు



ముస్తాబాద్ మార్చి 7 (జనం సాక్షి) మండల కేంద్రంలో ముస్తాబాద్ నూతన బస్టాండ్ కు ప్రయాణ ప్రాంగణం,బస్ షెల్టర్ ముస్తాబాద్ అనే బోర్డు (సూచిక)లేక చాలా మంది ప్రయాణీకులు ఇబ్బందులకు గురవుతున్నారు .నూతన బస్టాండ్ నిర్మాణం జరిగినప్పటి నుండి బస్టాండ్ కు బోర్డు లేదు,దాని వల్ల హైదరాబాద్,కామారెడ్డి,కరీంనగర్,సిద్దిపేట నుండి ముస్తా బాద్ కు వచ్చే బందువులు చాలా సందర్భాల్లో బస్ లో వుండి బస్టాండ్ కు బోర్డు, (పేరు) లేక వేరో చోట దిగి తిరిగి ముస్తాబాద్ కు వచ్చిన సందర్భాలు చాలా ఉన్నాయని చెప్పవచ్చు.ఇక పాత బస్టాండ్ విషయానికి వస్తె పేరుకే పాత బస్టాండ్ అక్కడ బస్ స్టాండ్ వుండదు కానీ స్టాఫ్ వుంటుంది.కొన్ని సందర్భాల్లో ప్రయాణీకులు బస్టాండ్ ఇక ముందు వస్తాదనుకొని తెర్లుమద్ది మూలన దిగిన సందర్భాలు కూడా ఉన్నాయి.ఇది ముస్తాబాద్ యొక్క బస్టాండ్ పరిస్థితి జిల్లా లోనే పేరుగాంచిన మండలం చిన్న బోర్డు లేక ఎంత ఇబ్బంది అని స్థానికులు ముచ్చ టిస్తున్నారు.డిపో మేనేజర్ కు ఫోన్ చేసి బోర్డు పెట్టించమని అడిగితే పెట్టిస్త అని చెప్పడమే తప్ప పెట్టిందే లేదు అని ప్రయాణీకులు వాపోతున్నారు.ఇకనైనా డిపో మేనేజర్ స్పందించి బస్ షెల్టర్ ముస్తాబాద్ అనే బోర్డు వేస్తే ప్రయాణికులకు ఇబ్బందులు తప్పినట్టే అని స్థానికులు అంటున్నారు.

# ముంబాయిలో అర్ధ్ర సేవా పౌండేషన్ సేవలు అమోఘం: ఎంపీ వర్ష గైక్వాడ్



**ముస్తాబాద్ మార్చి 7 (జనం సాక్షి)**బందారం రమేష్ , బోగ హరికృష్ణ , సుధీర్ పాయి, నాగెల్ల దేవానంద్ గార్ల ఆధ్వర్యంలో నెలకొల్పిన స్వచ్ఛంద సేవాసంస్థ అర్ధ్ర సేవా పౌండేషన్ ( ఎన్ జి ఓ) గత సంవత్సరం లో స్థాపితమై అనేక మంది పేదవారికి సేవలందిస్తూ ముంబాయిలో ప్రముఖంగా నిలుస్తుంది. ఈ సందర్భంగా ముంబాయి సౌత్ సెంట్రల్ ఎంపీ ముంబాయి కాంగ్రెస్ అధ్యక్షురాలు వర్ష గైక్వాడ్ గారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. వివరాలు తెలుసుకుని ప్రత్యేకంగా ఆర్ధ్ర సేవా పౌండేషన్ ప్రతినిదులను అభినందిస్తూ ముంబాయితో పాటు పన్వెల్ , బీవండి , బోరివలీ , దహిసర్ లాంటి ప్రదేశాలలో అనాధ పిల్లల వివరాలు తెలుసుకుని వారికి సహాయ సహకారాలు అందిస్తూ ఒక సంవత్సర కాలంలోనే 80 కార్యక్రమాలు చేయడం చాలా గొప్ప విషయం అని ఆర్ధ్ర సేవా పౌండేషన్ వారి సేవలను కొనియాడారు. మీకు ఎప్పుడు ఎలాంటి సహకారం కావాలన్నా మీకు నా సహకారం అందిస్తానని ఈ సంధర్భంగా మాటిచ్చారు.వర్ష గైక్వాడ్ గారిని కలవడానికి సమన్వయ కర్త గా నాగెల్ల దేవానంద్ వ్యవహరించారు. ఈ సంధర్భంగా పౌండేషన్ అధ్యక్షులు బందారం రమేష్ మాట్లాడుతూ మేమింతగా మా సంస్థ ద్వారా సహాయం అందించడం లో మాకు తమ వంతు సహకారం అందిస్తున్న ధాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. అలాగే కేవలం బియ్యం , బట్టలే , చద్దర్లే కాకుండా రానున్న ఈ విద్యా సంవత్సరం లో కనీసం ఒక (1000) వెయ్యి పేద పిల్లలకు బుక్స్ ఒ పెన్నులు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ మార్గదర్శకులు నాగెల్ల దేవానంద్ , సుదీర్ పాయి , అధ్యక్షులు బందారం రమేష్ , బోగ హరికృష్ణ , మహేష్ అద్దగట్ల , రామ్ తివారి , విజయ చిన్నిమిల్లి, బందారం సోనాలి, తనిష్క బోగ , నిధి అద్దగట్ల, అమర్ కథం తదితరులు హాజరయ్యారు.

## ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో విజయవంతంగా ప్రజా పాలన



**కరీంనగర్ టౌన్ మార్చి 7 ( జనం సాక్షి )**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యా శాఖ కమిషనర్ గారి ఉత్తర్వుల మేరకు రెండవ రోజు ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక లో భాగంగా నాక్ మరియు అకడమిక్ రికార్డు లను సీనియర్ అధ్యాపకుల పర్యవేక్షణలో పరిశీలించి, తగు సూచనలు చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ ఒక ప్రకటన లో తెలిపారు.వార్షిక నివేదికలు, అకడమిక్ రికార్డులు, డిపార్ట్మెంట్ ప్రొఫైల్ లు శాఖల వారీగా అధ్యాపక బృందం పరిశీలించి, అవసరం అయిన చోట తగు చర్యలు తీసుకున్నారని, సెమిస్టర్ ఫలితాలు, ఇంటర్నల్ పరీక్షలు, మెంటార్ అధ్యాపకుల విద్యార్థుల రికార్డులు వైస్ ప్రిన్సిపల్ నితిన్, రాజయ్య లు, అకడమిక్ కో. ఆర్డినేటర్లు శంకరయ్య, కట్టా వేణు ల తో పాటు గా, ఐ క్యూ ఏ సి. కమిటీ అన్ని విభాగాలను సమన్వయ పరిచారని , ఈ కార్య క్రమాలలో స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రీసెర్చ్ కమిటీ కో. ఆర్డినేటర్ డా. ఎం. మల్లా రెడ్డి, లైబ్రేరియన్ డాక్టర్ జి. కృష్ణా రెడ్డి, కంప్యూటర్ విభాగం అధ్యక్షుడు ఆంజనేయులు, టి ఎస్ కే సి అధికారి డా సతీష్, కెరీర్ గైడెన్స్ సెల్ అధ్యక్షుడు సుధాకర్, వివిధ విభాగాల అధ్యక్షులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు. అకడమిక్ ప్లాన్, నాక్ గ్రేడ్ గుర్తింపు నకు సంబంధించిన వివిధ అంశాలపై అధ్యయనం చేసినట్లు అంతర్గత నైపుణ్య విభాగం తెలిపింది

## బోధన్ ఉషోదయ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా




**బోధన్, మార్చి 8 ( జనంసాక్షి ) :** ఈనెల 12వ తేదీన బోధన్ పట్టణంలోని ఉషోదయ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు కళాశాల కార్యదర్శి వి సూర్య ప్రకాష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12వ తేదీన ఉషోదయ డిగ్రీ కళాశాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఇందులో టాటా స్ట్రైవ్,హెటీరో ఫార్మా, శ్రీరామ్ పర్చూర్, ద ఎంపైర్ గ్రూప్, టి సి ఎస్, మెడ్ ప్లస్, విజయ బయో ఫెర్టిలైజర్స్, హెచ్ వన్ హెచ్ ఆర్ సొల్యూషన్స్, ఎల్ ఎం ఎస్ కార్పొరేషన్ మొదలగు 10 కంపెనీలు ఇందులో పాల్గొంటాయని, మ్యానుఫ్యాక్చరింగ్, స్టాఫింగ్, టెక్నీషియన్, అగ్రికల్చర్,ఆటోమొబైల్ ,ఫార్మా రంగంలో ఖాళీలు ఉన్నాయని వీటికి ఇంటర్,డిగ్రీ,పీజీ,ఎంబీఏ,ఐటిఐ,డిప్లొమా చేసినవారు అర్హులన్నారు. నిజామాబాద్, జగిత్యాల్, కరీంనగర్, కామారెడ్డి, హైదరాబాద్ మొదలగు చోట్ల నియామకాలు ఉంటాయని, ఒక్కు లక్ష 80 వేల నుండి రూపాయలు ఎనిమిది లక్షల 50 వేల వరకు సంవత్సరానికి జీతాలు ఉండవచ్చునని కూడా తెలియజేశారు.టాస్క్ (తెలంగాణ నైపుణ్యాల అభివృద్ధి సంస్థ) సౌజన్యంతో ఈ నియామకాలు చేపట్టడం జరుగుతుందని అందువల్ల బోధన్ పరిసర ప్రాంత ఉద్యోగార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు కళాశాల ప్లేస్ మెంట్ ఆఫీసర్ ఎం దీప 9381747072 లేదా కళాశాలలో నేరుగా సంప్రదించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గంగాధర్, ఉషోదయ మహిళా కళాశాల ప్రిన్సిపల్ హరికృష్ణ, రవీందర్, దీప తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళా దినోత్సవ కార్యక్రమం



**చిగురు మామిడి మార్చి7(జనంసాక్షి):**చిగురుమామిడి మండల కేంద్రంలో చిగురుమామిడి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈరోజు మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి ఆకవరం భవాని శివప్రసాద్ గారు మాట్లాడుతూ సమాజంలో మహిళలు అంచలంచలుగా ఎదుగుతూ ఎన్నో ఉన్నత హోదాలలో ఉంటూ పురుషులతో సమానంగా ఉత్తమ ప్రతిభను చాటాలని మరియు మహిళలు తమ తమ వృత్తులలో ధైర్యంగా రాణించాలని అన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆకవరం భవాని గారిని శాలువాతో సన్మానించడం జరిగింది. మహిళా వార్డు సభ్యులకు మరియు గ్రామపంచాయతీ మహిళా సిబ్బందికి శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాశ బోయిన విజయలక్ష్మి రాజు గారలు మరియు మహిళా వార్డు సభ్యులు రాకం అంజమ్మ, కనుమల్ల లావణ్య,దున్నపోతుల సౌందర్య,వేల్పుల భాగ్య గారలు మరియు గ్రామపంచాయతీ మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పెన్ను ప్యాడ్స్ పంపిణి



**మల్లాపూర్, మార్చి07(జనంసాక్షి)** మండలంలోని గొర్రెపల్లి గ్రామానికి చెందిన గెల్లె మల్లేష్ యాదవ్ (ఎన్ ఆర్ ఐ) గత కొన్ని రోజులలో జరగబోయే పదవ తరగతి పరీక్షల నిమిత్తం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో మండలంలో మొగిలిపేట్ జడ్పిహెచ్ ఎస్ స్కూల్ 10 తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థులకు ప్యాడ్స్ మరియు పెన్నులను సర్పంచ్ గోల్కొండ కళ -రమేష్ చేతుల మీద పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు లింగన్న, రాజరత్నం , కన్నయ్య, రాధ , జ్యోతి,సుమలత, కవిత, మరియు డా.అచ్చు సతీష్ కుమార్, శేఖర్ యాదవ్, శివ పాల్గొన్నారు

# ఎండుతున్న వరి పొలాలు



**ముస్తాబాద్ మార్చి 07 (జనం సాక్షి)** వ్యవసాయం మీద ఆధారపడి దాదాపు 30 ఎకరాల వ్యవసాయం చేసుకుంటున్న రైతులు జీవనం సాగిస్తున్న రైతులు నక్క వాగు పై ఆధారపడిన రైతులు మల్లన్న సాగర్ ప్రాజెక్టు ద్వారా నీరు వస్తదని ఆశతో పొలాలు వేసుకుంటే చేతికిచ్చే దశలోనే ఎండిపోతుంటే రైతులు ఏం చేయలేక కన్నీటి చుక్కలతో ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు లకవత్ పంతులు, లకవత్ ఆంజ నాయక్, లకత్ బీమా నాయక్, రామా దారి నాయక్, రామావ కిట్టు నాయక్, రైతులు అప్పులు చేసి వ్యవసాయానికి వెళితే తీరా బోరు బావులు ఎండిపోయి మల్లన్న సాగర్ మీరు వస్తాదేమో అని ఆశతో ఎదురుచూస్తున్న రైతులు

# మోత్కులగూడెం గ్రామంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం

## ఎఫ్ పి ఓ చైర్మన్ సంద మహేందర్

**జమ్మికుంట, మార్చి 7 (జనం సాక్షి):** జమ్మికుంట ఎఫ్ పి ఓ చైర్మన్ సంద మహేందర్ ఆధ్వర్యంలో శనివారం మోత్కులగూడెం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమమును ఘనంగా జరుపుకున్నారు.దీనికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట కె వి కె శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకటేశ్వరరావు,ప్రశాంతిలు హాజరై మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని,దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర గణనీయంగా ఉందని అన్నారు.రాబోయే రోజులలో






మహిళలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న జమ్మికుంట కె వి కె అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము, 11వ వార్డు కౌన్సిలర్ పొనగంటి విష్ణు, మాజీ కౌన్సిలర్లు, గ్రామ మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనారు.



## జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ఎడపల్లి, మార్చి 8 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేములపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పాఠశాలలో జరుగుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లులతో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్, తల్లులకు వన్ మినిట్ గేమ్స్ నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. ఆద్యంతం సరదాగా సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లులతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పోల రాధ, మహిళా ఉపాధ్యాయినిలు చంద్రకళ, ఉష, శోభారాణి, విజయ, పుష్పలత మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎడపల్లి మండల జేపీసీ చైర్మెన్ రాజలింగం ఆకస్మిక మృతి

**ఎడపల్లి, మార్చి 8 ( జనంసాక్షి ) :** సీనియర్ నాయకులు, మండల జేపీసీ చైర్మెన్, విశ్రాంత ఉపాధ్యాయులు రాజలింగం సార్ శుక్రవారం రాత్రి ఆకస్మిక మృతి చెందారు. ఎడపల్లి గ్రామంలో తనదంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సాధించిన రాజలింగం సార్ ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరం. ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ గ్రామంలో ఏదో చేయాలనే తపనతో సుమారు 40 ఏళ్ల క్రితం స్థానిక ఉద్యోగులను ఏకీకృతం చేసి స్థానిక ఉద్యోగుల సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంఘం ఆధ్వర్యంలో ప్రగతి పబ్లిక్ స్కూల్ ను ఏర్పాటు చేసి పలువురు నిరుద్యోగులకు బాసటగా నిలిచారు. గ్రామ పెద్దగా సీనియర్ నాయకుడిగా గ్రామ చరిత్రపై పట్టున్న ఆయన రాబోయే రోజుల్లో యువతకు గ్రామ చరిత్రను తెలియజేయాలని ఉద్దేశంతో ఓ పుస్తకాన్ని ఆవిష్కరించారు. నేటి సమాజంలో సీనియర్ సిటిజన్లు నిరాదరణకు గురవుతున్నారని గుర్తించి ఆయన ఆధ్వర్యంలో సీనియర్ సిటిజెన్ల ఫోరమ్ ఏర్పాటు చేసి పలు గ్రామాల్లో పాఠశాలలో అవగాహన సదస్సులను నిర్వహించారు. లయన్స్ క్లబ్ లో మెంబెర్ గా చేరి ప్రతి ఏటా వినాయక చవితి సందర్భంగా వినాయకుని మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేసేవారు. ఇదిలా ఉండగా ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో భాగంగా నిర్వహించిన మరి దశ ఉద్యమంలో ఆయన పాత్ర కీలకం బోధన్ కు ధీటుగా ఎడపల్లిలో జేపీసీ ని ఏర్పాటు చేసి కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టి సుదీర్ఘంగా నిరాహార దీక్షలను నిర్వహించారు. గ్రామంలో కనిపించని నాలుగో సింహంలో పలువురు రాజకీయ నాయకులకు వెన్నంటి ఉంటూ సలహాలు సూచనలు చేసిన గొప్ప రాజా నీతిజ్ఞులు రాజలింగం సార్ అని చెప్పడంలో సందేహం లేదు. రాజలింగం సార్ ఆకస్మిక మరణం గ్రామానికి తీరని లోటు. సార్ ఆత్మకు ప్రశాంతత కల్పించాలని వారి కుటుంబీకులకు మనోనిబ్బరం అందించాలనీ ప్రతీ ఒక్కరూ కోరుతున్నారు.





# హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక ట్రయల్స్ పూర్తి

## మెరిసిన 20 మంది క్రీడాకారులు

**కరీంనగర్ టౌన్ మార్చి 7 (జనంసాక్షి)** ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ మెన్ సెలక్షన్ ట్రయల్స్ కొత్తపల్లిలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్లో సెలక్షన్ ట్రైల్స్ లో సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు ఇట్టి పోటీలకు ముఖ్య అతిథిగా అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ శ్రీమతి పోలసాని శిరీష క్రీడాకారులను పరిచయం చేసుకోవడం జరిగింది ఇట్టి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను 20 మందిని ఎంపిక చేయడం జరిగింది ఎంపిక చేసిన క్రీడాకారులకు కోచింగ్ క్యాంప్ నిర్వహించి ఈనెల 13 నుండి 15 వరకు హైదరాబాద్ జిల్లాలోని చింతల్ బస్తి గ్రౌండ్లో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్బాల్ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు పాల్గొనడం జరుగుతుందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వరరావు , బసర వేణి లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ నమిలకొండ ప్రభాకర్ , సంయుక్త కార్యదర్శి హ్యాండ్ బాల్ కోచ్ మూల వెంకటేష్, సిరిసిల్ల ఆడక్ కమిటీ కన్వినర్ ఏ కృష్ణ హరి, చైతన్య కాలేజ్ కోచ్ జన్ను విజయ,జూవబి లు శ్రీధర్, శ్రీనివాస్,రఘు,మరియు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# రామగిరి మండలం కల్వచర్లలో ఉచిత ఎక్స్-రే కార్యక్రమం ప్రారంభం

రామగిరి జనం సాక్షి :02 రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఊపిరితిత్తుల వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఉచిత ఎక్స్-రే పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి తెలిపారు.శనివారం కల్వచర్ల పల్లె దవాఖానలో ఈ ఉచిత ఎక్స్-రే కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారానికి మించిన దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, ఛాతీ నొప్పి, దమ్ము వంటి లక్షణాలు ఉన్న వారు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.అలాగే సిగరెట్, మద్యం సేవించే వారు మరియు షుగర్ ఉన్న వారు కూడా తప్పనిసరిగా ఎక్స్-రే పరీక్షలు చేయించుకోవాలని సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవేందర్ ఎంఎల్ హెచ్‌పి, హెచ్ఈఓ సీతారామయ్యా, ఎఎన్ఎం తారడ తిరుమల,ఆశా వర్కర్స్ విజయ,శారద,స్వప్న, డి ఈ ఓ పురుషోత్తండరమేష్ పాల్గొన్నారు.





# చిగురుమామిడి మండల కేంద్రంలో దూడ పైన హైనా దాడి దూడ మృతి

ఈనెల చిరుమామిడి మండల కేంద్రంలో బొల్లి చంద్రయ్య అనే రైతు యధావిధిగా ఎప్పటిలాగానే రైతు పొలం వద్ద దూడను కట్టేయడంతో శుక్రవారం రోజున రాత్రి అయినా దూడ పైన హైనా దాడి చేసింది దూడ మృతి చెందినది.ఇందు గాను ఉదయం పాలు పిండడానికి వెళుతున్న రైతు చూసి కన్నీరు మున్నీరు అయ్యాడు ఇది తెలియగానే సమాచారం ఫారెస్ట్ అధికారులకు అందజేశారు వెంటనే ఫారెస్ట్ అధికారులు స్పందించి ఫారెస్ట్ అధికారి శేఖర్ సార్ వచ్చి చూసి ఇది హైనా దాడిగా స్పష్టంగా చేశారు.కాబట్టి ఇందుకు గాను గ్రామ పెద్దలు మరియు సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ గారు వచ్చి పరిశీలించారు రైతు బొల్లి చంద్రయ్యను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరడం జరిగింది.

# అనారోగ్య కారణాలతో మరణించిన భార్యాభర్తలు మరణంలోను వీడని ఆలుమగల బంధం

**-అనారోగ్య కారణాలతో భర్త చనిపోయిన కొన్ని గంటల్లోనే భార్య మృతి**

**చొప్పదండి, మార్చి 7 (జనం సాక్షి):** ఎన్నేనో జన్మల బంధం నీది... నాది అన్నట్లు భార్యభర్తలు చివరి మజిలిలోని మరణంలోనూ వారి బంధం వీడిపోలేదు. భర్త చనిపోయిన ఐదుగంటలలోపే భార్య కూడా నీ మరణంలో తోడుంటానని మరణించిన విషాదకర సంఘటన చొప్పదండి మున్సిపాలిటి పరిధిలోని 13వ వార్డులో జరిగింది. వివరాల్లోకి వెళ్లితే.. అనారోగ్యం, వృద్ధప్యంతో బాధపడుతున్న పొన్నాల లచ్చయ్య(85) శుక్రవారం సాయంత్రం చనిపోయాడు. అప్పటికే అనారోగ్యంతో వరంగల్ ఏంజిఏం హాస్పిటల్లో చిక్సిత పొందుతున్న ఆయన భార్య పొన్నాల హనుమమ్మ(80) భర్త మరణవార్త తెలుసుకొని బాధపడుతూ రాత్రి 10 గంటల ప్రాంతంలో ఆమె కూడా చనిపోయింది. కొన్ని గంటల వ్యవధిలోనే వృద్ధ దంపతులు చనిపోవడంతో వారి కుటుంబం, పట్టణంలో విషాదం నింపింది.



ప్రజాపాలనలో పల్లెప్రగతి 99రోజుల ప్రగతి ప్రణాళికలు..

# నవాబుపేట గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో విజయ్ కుమార్..

**చిగురుమామిడి మార్చి7 (జనంసాక్షి):** చిరుగుమామడి మండలం నవాబుపేట గ్రామంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో పల్లె ప్రగతి 99రోజలు ప్రగతి ప్రణాళిక సందర్భంగా గ్రామ సర్పంచ్ గుళ్ళ రజిత రాజు ఆధ్వర్యంలో మండల ప్రోగ్రామ్ అధికారి ఎంపీడీవో విజయ్ కుమార్ తో కలిసి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ పరిశుభ్రత అలాగే డ్రైనేజ్ వాటర్ లైన్ లీకేజ్ పనులను పరిశీలించి జడ్పీహెచ్ఎస్ స్కూల్ పరిశుభ్రత చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ కార్యదర్శి సంపత్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## బోధన్, ఎడపల్లిలలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే షకీల్ జన్మదిన వేడుకలు

**బోధన్, ఎడపల్లి మార్చి 8 ( జనంసాక్షి ) :**
బోధన్ మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ ఆమెర్ జన్మదిన వేడుకలను బోధన్, ఎడపల్లి మండలాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బోధన్ పట్టణంలోని నాయకులు బోధన్ మాజీ శాసన సభ్యులు మహ్మద్ షకీల్ ఆమెర్ జన్మదిన పురస్కరించుకొనీ ఏక చక్రేశ్వర శివాలయంలో ప్రత్యేక పూజలు మరియు అభిషేకం అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. షకీల్ నిండు నూరేళ్లు ఆయు ఆరోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పెర్క రామకృష్ణ, అడ్లూరి నరేష్, బాకోళ్ల శివ, వెంకటేష్, అజయ్, అంబనీ శివకుమార్,రజక, మిర్జాపురం హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**జాన్కంపేట్ లో..**
ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అజయ్, ప్రసాద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాపుల్స్ యూత్ ఆధ్వర్యంలో సీసీ కెమెరా ప్రారంభం



**మల్లాపూర్, మార్చి 07 (జనంసాక్షి)**
డలంలోని కొత్త ధాం రాజ్ పల్లి గ్రామంలో రాపుల్స్ యూత్ ఆధ్వర్యంలో సీసీ కెమెరా ఏర్పాటు చేశారు.నూతన సీసీ కెమెరా ను శనివారం రోజున సర్పంచ్ ఎగ్యరపు.లింబాద్రి, ఉప సర్పంచ్ బద్దం.హరీష్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి వంశీధర్ రెడ్డి లు ప్రారంభించారు.యూత్ ఆధ్వర్యంలో సీసీ కెమెరా ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ,మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని యూత్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్ష,ఉపాధ్యక్షులు నరేందర్,శ్రీనివాస్,నాయకులు సుధాకర్ రెడ్డి ,ఆది రెడ్డి,రాజేందర్, రాజ రెడ్డి,మధు,యూత్ సభ్యులు రాకేష్,అన్వర్,తిరుపతి,నర్సయ్య, మహేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని తాసిల్దార్ కు వినతి పత్రం



**మల్లాపూర్ మార్చి 07 (జనంసాక్షి)**
భారతీయ కిసాన్ సంగ్ మండల శాఖ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని రైతు భరోసా నిధులను రైతులకు పంపిణీ చేయాలని మల్లాపూర్ తాసిల్దార్ శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాచారం భూమారెడ్డి మండల అధ్యక్షుడు కళ్లెం మైపాల్ రెడ్డి గ్రామ అధ్యక్షులు పోచంపల్లి చిన్న రమేష్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు చిట్యాల లక్ష్మణ్ మెరపు గంగరాజం సంగిపు అనిల్ రెడ్డి నల్ల అమరేందర్ కొప్పెల రాజశేఖర్ రెడ్డి ఎలాల శ్రీనివాస్ రెడ్డి పెద్దిరెడ్డి లక్ష్మణ్ సారుగుదేవయ్య తదితర రైతులు పాల్గొనారు.




## ముస్తఫా నగర్ అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన సర్పంచ్ బండ సుకన్య

**గంభీరావుపేట మార్చి 07(జనంసాక్షి);**
గంభీరావుపేట మండల కేంద్రంలోని ముస్తఫా నగర్ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాన్ని శనివారం రోజు పర్యవేక్షించారు. సర్పంచ్ సుకన్య మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాను గర్భిణీలు బాలింతలు పిల్లలు పౌష్టికాహారం అందించాలని తెలిపారు అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందించే కోడిగుడ్లు బాలామృతం, అన్నం ఇతర పోషకాహారాన్ని సక్రమంగా అందించాలని, ఎమన్నా సమస్యలు తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ తుమ్మల రేఖ, ఉప సర్పంచ్, శివంది దేవయ్య,వార్డ్ మెంబర్లు కృష్ణ కాంత్ యాదవ్, ప్రజాప్రతినిధులు రమేష్ పాల్గొన్నారు

## మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం



**వీణవంక మార్చ్ 7(జనంసాక్షి)**
వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన ఏలవేణి రాజేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తోటి మిత్రులు తన వాగ్దేవి ఫార్మసీ కాలేజీ కి చెందిన క్లాస్మేట్స్ రాజేందర్ కుటుంబానికి 2.7 లక్షల రూపాయల అర్థిక సహాయం చేసి తమ ఉదారతను చాటు కున్నారు.మృతుని ఇద్దరు పిల్లల భవిష్యత్తుకు భరోసాగా,తన భార్య, వృద్ధాప్య తల్లి తండ్రులకు బాసటగా నిలవడం కోసం,తోటి క్లాస్మేట్స్ అందరు తమ వంతు సహాయం ఇతరుల నుండి సేకరించిన డబ్బును కరీంనగర్ డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేశారు.ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు నామోజు రమణ చారి, ముంద్రాతి చిరంజీవి,కుసుమ నవీన్, పర్లపల్లి నాగేంద్ర,రాజేందర్ కుటుంబ సభ్యులు తోటి మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ బార్ అసోసియేషన్ కు విచ్చేసిన అదనపు సోలిసిటర్ జనరల్ కనక మేడల రవీంద్ర కుమార్

**బోధన్, మార్చి 8 ( జనంసాక్షి ) :**
భారతదేశ అదనపు సోలిసిటర్ జనరల్, పార్లమెంట్ మాజీ సభ్యులు కనక మేడల రవీంద్ర కుమార్ శనివారం బోధన్ బార్ అసోసియేషన్ లో న్యాయవాదులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని, న్యాయవాదుల సమస్యలను కేంద్ర న్యాయశాఖ సమావేశంలో చర్చించి అమలు కోసం ప్రయత్నం చేస్తానని న్యాయవాదులు ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ న్యాయవాదుల అసోసియేషన్ అధ్యక్షులు బి. రాములు, ఉపాధ్యక్షులు విఆర్ దేశాయ్, ప్రభుత్వ అదనపు న్యాయవాది గౌసుద్దీన్, ప్రభుత్వ సహ న్యాయవాది బొగ్గుల రవీందర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఎం గంగారెడ్డి, సి హెచ్ వి హనుమంతరావు, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, నంద కుమార్, ఫోశెట్టి , నరేష్ కులకర్ణి, దత్తాత్రేయ కులకర్ణి, మరియు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.






## ఘన్ముక్ల మోడల్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు వేడుకలు

**వీణవంక మార్చ్ 7 (జనంసాక్షి)**
వీణవంక తెలంగాణ మోడల్ స్కూల్ ఘన్ముక్ల లో ఘనంగా 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడుకోలు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి శోభారాణి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు చదువుతో పాటు అన్ని కార్యక్రమాలలో ముందుండాలని సూచించారు.మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్, ఉపాధ్యాయబృందం విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు పాఠశాలలో పొందిన జ్ఞానంతో వివిధ రంగాలలో రాణించాలని,పదవ తరగతి వార్షిక పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు తదుపరి అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల విద్యాధికారి శోభారాణి కి శాలువాతో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయుల బృందం సత్కరించారు.విద్యార్థులు తమ పాఠశాల ఉపాధ్యాయులకు ఘనంగా సత్కరించారు.అనంతరం విద్యార్థుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి.

## నిత్య జనగణమనలో పాల్గొన్న ఎమ్మెల్యే



**జగిత్యాల బ్యూరో మార్చి 7(జనంసాక్షి)**
జగిత్యాల పట్టణంలోని క్లాక్ టవర్ కేంద్రంగా ఏర్పాటు చేసిన నిత్య జనగణమన కార్యక్రమంలో శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తురి గంగాధర్ ఆధ్వర్యంలో దివంగత వుటూరి గంగారాం – సరోజనల జ్ఞాపకార్థం జగిత్యాల టవర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన వాటర్ కూలర్ చలి వేంద్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సమిిండ్ల వాణి శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు తోట మల్లికార్జున్, డిష్ జగన్, కొలగాని సత్యం, ఏనుగుల రాజు, కౌన్సిలర్ బొలుసాని శ్రీనివాస్, కౌన్సిలర్ జ్ఞానేశ్వర్, బోడ్ల జగదీశ్, రేపల్లె హరి కృష్ణ , సత్తయ్య నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## 17న అసెంబ్లీ ముట్టడి సఫాయి కార్మికులు

**ముస్తాబాద్ మార్చి 7( జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని గత ఐదు నెలల నుండి జీతాలు లేక ఇబ్బందుల పాలవుతున్నాం అని మండల సఫై కార్మికుల అధ్యక్షులు లోకం శ్రీనివాస్ అధ్యయంలో మండల అభివృద్ధి అధికారి లచ్చులకు విరివి పత్రం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేయడానికి ఒకరోజు సెలవును ఎప్పటి వరకు కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంచు నర్సింలు, దేవయ్య,స్వరూప, శీలం దుర్గవ్వ మల్లవ్వ, బాలయ్య ,రాజు,సుధాకర్ బాలెళ్ళు, పాల్గొన్నారు.



# జీవన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

## అధినేతకు పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్న జీవన్ రెడ్డి

**ఆర్మూర్,మార్చి 7 (జనంసాక్షి):** బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా శనివారం పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన గులాబీ బాస్ ఆశీర్వాదం తీసుకున్నారు. కేసీఆర్ కు పుష్ప గుచ్ఛం ఇచ్చి పాదాభివందనం చేసిన జీవన్ రెడ్డి ఆయనపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డికి కేసీఆర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో నూరేళ్ల ప్రశాంత జీవనం సాగించాలని, జీవితంలో ఇంకా మరెన్నో విజయాలు సాధించాలని కేసీఆర్ ఆశ్వీరదించారు.



**జీవన్ రెడ్డికి బర్త్ డే విషెస్ తెలిపిన కేటీఆర్**

ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి శనివారం తన పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్‌లో బీ ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ జీవన్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో జీవన్ రెడ్డి ప్రజా సేవలో మరిన్ని విజయాలు అందుకోవాలని కేటీఆర్ ఆకాంక్షించారు.

**జీవన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన హరీష్ రావు**

శాసనసభలో బీఆర్ఎస్ ఉప నేత, మాజీ మంత్రి హరీష్ రావు శనివారం పుట్టిన రోజు వేడుకలను జరుపుకుంటున్న పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. తన పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్‌లో హరీష్ రావును మర్యాద పూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకన్నారు. ఈ సందర్భంగా ఆయన జీవన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడమే కాకుండా భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో రాణించి మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు.




## పిట్లం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే

**పిట్లం మార్చి 07(జనం సాక్షి)**

పిట్లం మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయకర్త అధికారులతో కలిసి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత రావు పరిశీలించి, అందులో ఏర్పాటు చేసిన వైద్య సదుపాయాలు, పరికరాలు మరియు రోగులకు అందించే సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు మాట్లాడుతూ..పిట్లం మరియు చుట్టూ పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్మించిన ఈ నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని ఈ నెల చివరి వారంలో గౌరవ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజ నరసింహ గారి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఆసుపత్రి ప్రారంభం అయిన తరువాత మండలంలోని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.అలాగే ఆసుపత్రిలో అవసరమైన అన్ని సౌకర్యాలు సమకూర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుమ్మరి శేఖర్, ఏఎంసి వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ శపథం రెడ్డి సీనియర్ నాయకులు అడ్వకేట్ రామ్ రెడ్డి, ఇమ్రోజ్, మోయిన్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సివిల్స్ ర్యాంకర్ గుడెల్లి సృజన తల్లిదండ్రులకు సన్మానం

**రామగిరి, (జనంసాక్షి ) :**

యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలో 55వ ర్యాంకు సాధించి ఐఏఎస్ కు ఎంపికైన సివిల్స్ ర్యాంకర్ గుడెల్లి సృజన తల్లిదండ్రులు గుడెల్లి రాజేశం ? రాణి (ఓసీపీ-1 జనరల్ మజ్దూర్) దంపతులను పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలో సృజన 55వ ర్యాంకు సాధించడం జిల్లాకు గర్వకారణమని తెలిపారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఆమె కష్టపడి ఈ స్థాయి విజయాన్ని సాధించడం అభినందనీయమని అన్నారు. ఆమె సాధించిన ఈ విజయంతో యువతకు మంచి ప్రేరణ లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల రాంమూర్తి, ఉపాధ్యక్షులు సాగిరి మహేందర్, కొలిపాక సత్తన్న, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు మేరుగు యాదగిరి, కామని రాజేశం, మాజీ జడ్పీటీసీ ఎల్లే రాంమూర్తి, కూడె రాజమౌళి, బండి రాజనర్సు, వేముల సతీష్, దొంతుల రవీందర్, ఆడెపు వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

### లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అమర్నాథ్

**పిట్లం మార్చి 07 (జనంసాక్షి)**

లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అమర్నాథ్ అధికారిక పర్యటన లో భాగంగా పిట్లం వచ్చిన సందర్భంగా శుక్రవారం సాయంత్రం జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పిట్లం క్లబ్ ద్వారా సమాజానికి అందుతున్న సేవలను కొనియాడారు 2025-26 సంవత్సరంలో పిట్లం లయన్స్ చేసిన సేవా కార్యక్రమాలకు గాను అధ్యక్షులు నారాయణ సార్ కు ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్స్ సర్టిఫికెట్ అందచేయడం జరిగింది, మరియు మెదక్ రీజియన్ లో చేసిన కార్యక్రమాలకు గాను రీజియన్ చైర్మన్ అనిత మేడం కు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్స్ పిన్, రీజియన్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్ కు గ్లోబల్ యాక్షన్ టీం (GAT)Appreciation certificate ను అందచేశారు, ఈ కార్యక్రమం లో నారాయణ ఖేడ్ జోన్ చైర్మన్ రాజ్ కుమార్, ఎల్ఈఓ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ కార్తీక్,పిట్లం లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## నారీ లోకానికి ఆదర్శం “ పైడి సుచరిత రెడ్డి”

✧ అంకాపూర్ స్పైసెస్ పేరుతో వ్యాపారం

✧ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు

**ఆర్మూర్,మార్చి 7(జనంసాక్షి):**



మహిళలు జీవితంలో పురుషులతో సమానంగా ఎన్నో బాధ్యతలతో అనేక రూపాలను దాల్చుతున్నారు.కుటుంబాన్ని ప్రేమతో నడిపిస్తూనే? సమాజంలో బాధ్యత గల నాయకురాలిగా ఫౌండేషన్ ద్వారా సేవను అందిస్తూ, వ్యాపార రంగంలోనూ తన ప్రతిభను చూపుతున్నారు.ఈ మహిళా దినోత్సవం సందర్భంగా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తూ, నారీ లోకానికి ఆదర్శంగా నిలుస్తున్న ఆర్ఆర్ ఫౌండేషన్ స్థాపకులు, అంకాపూర్ స్పైసెస్ అదినేత్రి పైడి సుచరిత రెడ్డి పై కథనం..

తెలంగాణ ప్రాంతానికి వ్యవసాయ రంగంలో ఆదర్శంగా నిలుస్తున్న గ్రామంలో అంకాపూర్ గ్రామం ఒకటి.తాను పుట్టి పెరిగిన ఊరి పేరుతోనే పైడి సుచరిత రెడ్డి వ్యాపారం ప్రారంభించి దేశ విదేశాలకు తమ ఉత్పత్తులను చేరవేస్తున్నారు.అంకాపూర్ గ్రామంలో పండించే పంటలలో పసుపు,మొక్క జొన్న, కూరగాయలకు ప్రత్యేక గుర్తింపు ఉంది.ఇందులోనే భాగంగా ఇక్కడ రైతులు సహజ సిద్ధంగా పండించే మసాలా దినుసులను,ఎలాంటి హానికరమైన రసాయనాలు,కల్తీ లేకుండ మసాలా పొడిలను వినియోగదారులకు అందించి ఆరోగ్యమైన సమాజం తయారు చేయాలని లక్ష్యంతో రెండు సంవత్సరాలుగా అంకాపూర్ స్పైసెస్ వ్యాపారాన్ని చేస్తూ ముందుకు సాగుతున్నారు. తన తండ్రి పైడి రాకేష్ రెడ్డి ఎమ్మెల్యేగా కొనసాగుతున్న, ఆర్థికంగా స్వాతంత్ర స్వేచ్ఛతో వ్యాపారంలో కొనసాగుతున్నారు.ఒక మహిళగా వ్యాపారంలో స్థిరపడాలనే ఆలోచనతో సంశయం లేకుండా ధైర్యంతో ముందుకు సాగుతున్న పైడి సుచరిత రెడ్డికి “ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు”..

## కస్తూర్బా గాంధీ బాలికల విశ్వవిద్యాలయంలో వైద్య శిబిరం

**గంభీరావుపేట మార్చి 7 (జనంసాక్షి);**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా కేజీబీవీ రెసిడెన్షియల్ హాస్టల్లో వైద్య శిబిరం నిర్వహించారు. మొత్తం 261 మందిని పరీక్షించి మందులు అందించారు ఈ కార్యక్రమంలో విద్యార్థినిలకు సిపిఆర్ పై అవగాహన మరియు వ్యక్తిగత పరిశుభ్రత పై నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి డాక్టర్ లు అభినయ్, పుష్ప, అఖిల్, అరుణ ప్రిన్సిపాల్ వసంత కళాశాల సిబ్బంది మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు”

**కరీంనగర్, మార్చి 07 (జనంసాక్షి) :**

కరీంనగర్ లో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కాలేజీ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులు, అధ్యాపకులతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. “అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా అధ్యాపకులను ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... మహిళలు సమాజ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. విద్యార్థినులు మంచి విద్యను అభ్యసించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, జీవితంలో ఉన్నత స్థానాలను సాధించాలని సూచించారు. మహిళల సామాజిక స్థానాన్ని బట్టే ఆ సమాజం ప్రగతిని అంచనా వేయవచ్చుని, మహిళలకు సమాన గౌరవం కల్పించి, పట్టించుకున్నప్పుడే ఆ సమాజం బాగుంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వాలు మహిళల ప్రగతికి పెద్ద పీట వేస్తున్నాయని, మహిళల చదువుకోసం, ఉద్యోగాల కోసం ప్రత్యేక అవకాశాలను కల్పిస్తోందని, మహిళల సంరక్షణ కోసం కొత్త చట్టాలను తీసుకొస్తుందని, మహిళా సిబ్బంది, విద్యార్థినులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## మార్చి 15 నుండి యోగా తరగతులు ప్రారంభం

ఎల్లారెడ్డిపేట, మార్చి 07, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్లే గ్రౌండ్‌లో ఈ నెల 15 నుండి ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు యోగా క్లాస్‌లు ఉంటాయని, యోగా నిర్వహకుడు రమేష్ శనివారం తెలిపారు. రమేష్ మాట్లాడుతూ ఈ యోగా క్లాస్‌లకు అందరూ ఆహ్వానితులే అని యోగా గురువు ఎలిగేటి కృష్ణ హాజరవుతారని అన్నారు. ప్రస్తుత జీవన విధానంలో మార్పు రాకుంటే మెదడు, గుండె జబ్బులు, లివర్, బ్లడ్ క్యాన్సర్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువ కాబట్టి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా యోగా చేయడమే ఉత్తమం అన్నారు. బి.పి, షుగర్, ఒత్తిడితో బాధపడుతున్నవారు, సీనియర్ సిటీజన్స్ ఎవరైనా కూడా సద్వినియోగం చేసుకోవచ్చని వివరాలకు దుంపెన రమేష్ 9441672057, సాన రవి 8096742710లను సంప్రదించాలని కోరారు.

## వైద్యం వికటించి గుండారం గ్రామంలో ఒకరు మృతి ?

ఎల్లారెడ్డిపేట, మార్చి 07, (జనంసాక్షి) :

ఎల్లారెడ్డిపేట మండలంలోని గుండారం గ్రామంలో శనివారం వైద్యం వికటించి లకావత్ గేని(52) అనే మహిళా మృతి చెందినట్లు ప్రచారం జోరుగా కొనసాగుతుంది. మూడు రోజులుగా మృతి చెందిన మహిళకు ఓ ఆర్ఎంపి వైద్యుడు చికిత్సలు చేశాడని తెలిసింది. ఆ మహిళ జ్వరం రావడంతో ఆర్ఎంపి డాక్టర్‌ను సంప్రదించగా ఆమె ఇంటికి వెళ్లి మూడు రోజులుగా చికిత్సలు చేశాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబ సభ్యులు కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో గుండె పోటుతో మృతిచెందిందని కొంతమంది చెప్పడం జరిగింది. ఏది ఏమైనా మృతిచెందిన మహిళా కుటుంబంతో కేసు పెట్టకుండా సంప్రదింపులు జరుగుతున్నాయని మండలంలో ప్రజలు చర్చించుకుంటున్నారు.

## రేపటి నుండి హెచ్‌పివి టీకా

## 14-15 ఏళ్ల బాలికలకు ఉచితంగా టీకాలు

ఎల్లారెడ్డిపేట, మార్చి 07, (జనంసాక్షి) :

ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలంలోని 432 మంది పిల్లలు టీకా వేసుకునేందుకు అర్హులుగా గుర్తించామని శనివారం మండల వైద్యాధికారి డాక్టర్ సారియా అంజుం తెలిపారు. ఇప్పటికే టీకాలు ఇచ్చేందుకు మండలంలోని ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చామన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో టీకాల కార్యక్రమం ప్రారంభం కానుందన్నారు. ఏప్రిల్ 2011 నుండి మార్చి 2012 మధ్య పుట్టిన ఆడపిల్లలకు తల్లిదండ్రులు బాధ్యత యుతంగా వ్యాక్సిన్ వేయించాలని మండల వైద్యాధికారి డాక్టర్ సారియా అంజుం, సిహెచ్‌సి డాక్టర్ రఘు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.

## నేడు ఏడవ వార్డులో పర్యటించనున్న ఎమ్మెల్యే విజయ రమణారావు

### విజయవంతం చేయండి : కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్



సుల్తానాబాద్,మార్చి 07(జనంసాక్షి) :

నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏడవ వార్డు ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో జరిగే వేడుకలకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరవు తున్నట్లు ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత కౌన్సిలర్లు పాల్గొననే,ఈ కార్యక్రమాన్ని వార్డు పరిధిలోని మహిళలు అభిమానులు యువకులు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు విజయవంతం చేయాలని కోరారు.

## ఆర్ఎఫ్‌సీఎల్ టౌన్‌షిప్ సెక్యూరిటీకి జీతాలు ఇవ్వడం లేదు..

గోదావరిఖని, జనంసాక్షి :

ఆర్ఎఫ్‌సీఎల్ టౌన్‌షిప్ సెక్యూరిటీ సిబ్బందికి గత మూడు నెలల నుంచి డిసెంబర్ జనవరి ఫిబ్రవరి మూడు నెలలు జీతాలు రాలేదని, నాలుగో నెల నడుస్తున్నదన్నారు.ఆర్ఎఫ్‌సీఎల్ మేనేజ్మెంటు కు అనేకసార్లు సెక్యూరిటీ గార్డుల ఆర్థిక పరిస్థితులు విన్నవించామని పేర్కొన్నారు. మూడు నెలల జీతాలు రాకపోవడంతో కుటుంబాన్ని పోషించు కోవడానికి ఇబ్బంగా మారిందని తెలిపారు.కనీసం నిత్యవసర సరుకులకు,పిల్లల బడి ఫీజులు, అద్దెకిరాయిలు ఇంకా అనేక సమస్యలతో సతమతమవుతూ జీవిస్తున్నామని తెలిపారు.ఆర్ఎఫ్‌సీఎల్ మేనేజ్మెంట్‌కు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని సెక్యూరిటీ గార్డులు తెలిపారు.శనివారం ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌లో కూడా జీతాలు ఇవ్వడం లేదని ఫిర్యాదు చేశారు.అనేక కారణాలు చెప్పి అప్పుడు..ఇప్పుడు అని కాలం వెల్లదీస్తున్నారని పేర్కొన్నారు.సెక్యూరిటీ సిబ్బంది అర్థం చేసుకుని సకాలంలో జీతాలు ఇవ్వాలని కోరారు. వినతీపత్రం ఇచ్చిన వారిలో బి.నర్సింగ్, ఎస్ఎం బాషా, బి.కార్తిక్, ఎంఎఫ్ అలీ, ఎం.డి.అఫ్సర్, సీహెచ్.శేఖర్, ఎ,నారాయణ, ఎన్.సరమ్ తదితరులు పాల్గొన్నారు.





## దాసోహం కుటుంబాన్ని పరామర్శించిన పెద్దపల్లి జిల్లా బీజేపీ నేతలు

సుల్తానాబాద్,మార్చి 07(జనంసాక్షి) :

సుల్తానాబాద్ పట్టణ కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు దాసోహం వెంకటేశ్వర్లు తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించి వారి చిత్రపటానికి నివాళి అర్పించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడారి అశోక్ రావు,ఉపాధ్యక్షులు శనిగరపు రమేష్ జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ ఎల్లంకి రాజన్న, జిల్లా సహాయ కార్యదర్శి గర్రెపల్లి నారాయణస్వామి, బిజెపి సీనియర్ నాయకులు నాగుల మల్యాల తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

- ఒకటవ వార్డు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ





సుల్తానాబాద్,మార్చి 07(జనంసాక్షి) :

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమమని, వార్డులలో ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కార దిశగా చర్యలు చేపట్టుతామని, మున్సిపల్ చైర్పర్సన్ బిరుదు రాధాకృష్ణ స్పష్టం చేశారు. శనివారం ప్రజాపాలన పట్టణ ప్రణాళికలో భాగంగా 1వ వార్డులో జరిగిన కార్యక్రమంలో రాధాకృష్ణ అధికారులు కౌన్సిలర్లు పాల్గొని వార్డులో ఉన్నటువంటి వివిధ రకాల సమస్యలను తెలుసుకున్నారు. ఒకటో వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దు గ్యాల,సంతోష్ రావు ,వార్డు కౌన్సిలర్ ఈర్ల స్వరూప శేఖర్,ఉట్ల వర ప్రదీప్, బాకం సాయికిరణ్, చింతల రాజు, తొర్రి కొండ ప్రభాకర్ తోపాటు మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ నూతన గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణారావు!!



సుల్తానాబాద్,మార్చి 07(జనంసాక్షి) :

మండలం లోని నారాయణరావుపల్లి గ్రామానికి చెందిన పొన్నం స్వప్న అంజయ్య నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై ఇందిరమ్మ నూతన గృహాన్ని ప్రారంభించారు.అనంతరం లబ్దిదారులకు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గ్రామ సర్పంచ్ నామిని రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్,గొల్లపల్లి మాజీ సర్పంచ్ బండారి రమేష్,పలు గ్రామాల సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## దాసోహం కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్



సుల్తానాబాద్,మార్చి 07 (జనంసాక్షి) :

సుల్తానాబాద్ పట్టణ కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు దాసోహం వెంకటేశ్వర్లు తల్లి దాసోహం సరోజన ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను శనివారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వె రబెల్లి రఘునాథ్ కలిసి పరామర్శించి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మీడియా కన్వీనర్ పల్లి రాకేష్, దాసోహం శ్రీనివాస్,దాసోహం అనిల్,దాసోహం సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## గని కార్మికుల మౌలిక సదుపాయాలు కల్పించాలని సీఐటీయూ ధర్నా

### సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎర్రవల్లి ముత్యంరావు..





గోదావరిఖని, జనంసాక్షి :

సీఐటీయూ బ్రాంచ్, రాష్ట్ర నాయకులు సింగరేణి జీడీకే.2వ గని కార్మికుల మౌలిక సౌకర్యాల సాధన కోసం గేట్ మీటింగు..ధర్నా నిర్వహించారు.శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎరవల్లి ముత్యంరావు, మెండె శ్రీనివాస్ మాట్లాడుతూ గనిపై ఉన్న స్థానిక సమస్యలపై ఉద్యోగస్తులు అనేక విషయాలు సిఐటియు నాయకత్వానికి తెలియజేయడం జరిగిందిని, ఆ డిమాండ్లనే వినతి పత్రం తయారుచేసి ఉద్యోగస్తుల అందరితో మా నాయకత్వం సంతకాల సేకరణ చేయించడం జరిగిందన్నారు. ఎక్కడ చూసినా చెత్త చెదారం, వానకు ఊరిసే రేకులు,గదులు, వెల్తురు లేనిదారులు,పాములు, కుక్కల,దోమల బెడద, సౌకర్యవంతంగా లేని నీటిపంపులు, కార్మికుల వస్తువులు భద్రపరచుకోవడానికి లాకర్లు లేక ఇబ్బంది పడడం, అలాగే యాక్టింగ్ ల సమస్య పని ఒత్తిడి తదితర కారణాలతో టెక్నీషియన్లు లేక ఇబ్బంది పడుతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది యువ టెక్నీషియన్లను డిప్టేషన్ ల పేరుతో ఓసిపి 5 పంపిస్తూ గని లో పనిచే కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని తెలియజేశారు, వాషింగ్ పంపుల వద్ద పాకూరు పేరుకపోయి కాళ్లు చేతులు కట్టుకుందాం అంటే జారి పడే అవకాశాలు ఉన్నాయని గని పై చెత్తతో నిండి ఉండని ఎటు వెళ్ళాలన్నా క్రిమి కీటకాలు పాముల కుక్కలు కోతుల భయంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ చెత్తాచెదారంలోనే భోజనాలు చేయ వలసిన పరిస్థితిలు ఉన్నాయని తెలియజేశారు పై అధికారులకు ఎన్నిసార్లు విన్న వించిన కనీస మౌలిక సమస్యలు సౌకర్యాలు సంక్షేమం నిర్లక్ష్యం వహిస్తున్నారని.. 15 రోజుల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోతే యజమాన్యం అధికారుల నిర్లక్ష్యాన్ని సిఐటియు సహించదని అవసరమైతే యూనియన్ల కతీతంగా ఉద్యోగస్తులందరినీ ఏకం చేసి గని పై పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని యాజ మాన్యాన్ని హెచ్చరించారు. ఉద్యోగస్తులతో సంతకాలు చేయించిన.. సమస్యల వినతి పత్రాన్ని గని మేనేజర్‌కి అందించారు. అనంతరం సిఐటియు పోరాటాలకు ఆకర్షితులైన ఉద్యోగస్తులు ఎ కుమార్. జి బాబూరావు. ఎండి గౌసుద్దీన్. టి శ్రీనివాస్. యూనియన్ లో చేరడం జరిగింది వీరందరికీ కామ్రేడ్: ఎరవల్లి ముత్యం రావు, మెండె శ్రీనివాస్ సిఐటియు కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎరవల్లి ముత్యంరావు, అర్జీవన్ బ్రాంచ్ గౌరవ అధ్యక్షులు ఆరేపల్లి రాజమౌళి, అర్జీవన్ కార్యదర్శి మెండె శ్రీనివాస్, పిట్ కార్యదర్శి అనబోయిన శంకర్, పుప్పాల శ్రీనివాసరావు, పెంద్యం సమ్మయ్య, మెదరీ కుమార్, గద్దె జనార్దన్ రెడ్డి, తాళ్ల శ్రీనివాస్, సిహెచ్ లక్ష్మణ్, కొమురయ్య, ఉరుసు సందీప్, భీమానాయక్,రాకేష్,రామకృష్ణ, రాజయ్య, 50 మంది కార్యకర్తలు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.